## క్లుప్తంగా

### ఎమ్మెల్యే నాని గెలుపు ఖాయం



ఎమ్మెల్యే నానిని కలిసిన నాయకులు

ఏలూరు టౌన్: ఏలూరు ఎమ్మెల్యేగా మరోసారి అత్యధిక మెజార్టీతో ఆళ్ల నాని విజయం సాధించటం ఖాయమని, ప్రజలకు సంక్షేమం, నగర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని నాగవంశీయుల సంఘం జిల్లా నాయకులు బాయి వెంకట్రావు, కాళ్ల శ్రావణ్‌కుమార్ అన్నారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే ఆళ్ల నానిని వారు మర్యాదపూర్వకంగా కలిశారు. నానిని మద్దతు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని వారు అన్నారు. కార్యక్రమంలో సంఘం నేతలు సుఖాల సత్యనారాయణ, కొండల ప్రసాద్, మకర వెంకటేశ్వరరావు, ఎచ్చెర్ల ఉమా, పార్టీ బీసీ సెల్ నగర అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలచారి తదితరులు ఉన్నారు.

### నేడు ప్రపంచ నృత్య దినోత్సవ కార్యక్రమాలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ప్రపంచ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరానికి చెందిన హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వైఎంహెచ్‌ఏ హాలులో ప్రత్యేక నృత్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు హిందూ యువజన సంఘం మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యర్రా సోమలింగేశ్వరరావు, కళారత్న కేవీ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఉభయ గోదావరి జిల్లాల్లో శాస్త్రీయ నృత్య కళారంగంలో విశిష్టులైన నృత్య గురువుల నిర్వహణలో 120 మందికి పైగా నృత్య విద్యార్థుల ప్రదర్శనలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నృత్య సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నాట్యంలో తర్ఫీదు పొందిన విద్యార్థులు బృంద నృత్యాలు, కూచిపూడి శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా నాట్యాచార్యులుగా శాస్త్రీయ నృత్య శిక్షణారంగంలో విశేష సేవలు అందిస్తున్న 11 మందికి నృత్య గురువులకు ఆత్మీయ సత్కారం ఉంటుందని పేర్కొన్నారు.

### రక్షణ సైన్యం చర్చి నిర్మాణం



మాట్లాడుతున్న మేజర్ రమణయ్య

దెందులూరు: దెందులూరులో 35 ఏళ్ల చరిత్ర గల రక్షణ సైన్యం చర్చి శిథిలావస్థకు చేరిందని రూ.70 లక్షల అంచనా వ్యయంతో నూతన ప్రార్థనా మందిరాన్ని నిర్మిస్తున్నామని దెందులూరు రక్షణ సైన్యం కోర్ ఆఫీసర్ మేజర్ కే.రమణయ్య అన్నారు. ఆదివారం దెందులూరులో నూతన దేవాలయ నిర్మాణ కార్యవర్గ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. 1986లో ఈ చర్చి నిర్మించారని, ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం నూతన చర్చి నిర్మాణ ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. లెఫ్టినెంట్ కల్నల్ డీ.జోషియా పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు.

### ప్రజారంజకంగా వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత

ద్వారకాతిరుమల: ప్రజారంజక పాలన అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోను రూపొందించారని రాష్ట్ర హోం మంత్రి, గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత అన్నారు. గోపాలపురంలోని పార్టీ కార్యాలయంలో ఆమె ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జగనన్న అమలు చేసిన పథకాలనే కూటమి కాపీ కొట్టి.. సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోలో అమ్మ ఒడి పథకాన్ని రూ.15 వేల నుంచి రూ.17 వేలకు, పింఛన్ రూ.3 వేల నుంచి రూ. 3,500కు, రైతు భరోసాను రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారని అన్నారు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకాలను కొనసాగిస్తూ ఆ పథకాల ద్వారా రెట్టింపు లబ్ధి అందేలా మేనిఫెస్టోను రూపొందించారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా మేనిఫెస్టోను తీర్చిదిద్దినట్టు తెలిపారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని మంత్రి వనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

# ఆహ్లాదం.. ఆనందం

- రూ.1.85 కోట్లతో ఏలూరు పార్కుల అభివృద్ధి
- మహిళలు, వృద్ధులు, వాకర్స్‌తో కళకళ



వన్‌టౌన్‌లోని బుద్ధపార్కులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన భారీ బుద్ధుని విగ్రహం

ఏలూరు టౌన్: ఏలూరు నగరవాసులకు ఆహ్లాదాన్ని అందించేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక చొరవ చూపింది. నగరంలో ప్రజలు సాయంత్రం వేళ పిల్లలతో సరదాగా గడిపేందుకు నగరపాలక సంస్థ పార్కులను అభివృద్ధి చేశారు. వేసవిలో పాఠశాలలు, కళాశాలలు సెలవుల నేపథ్యంలో పిల్లలు పార్కుల్లో ఉత్సాహంగా ఆటలు ఆడుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని నగరాభివృద్ధిపై తన ముద్ర వేసుకుంటూ అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఏలూరు టూటౌన్, వన్‌టౌన్, త్రీటౌన్ ప్రాంతాల్లో ప్రజలకు ఉల్లాసాన్ని అందించేలా పార్కులను తీర్చిదిద్దుతున్నారు.

**ఆరు పార్కుల అభివృద్ధి**

ఏలూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జనరల్ ఫండ్స్, ఇడా నిధులు రూ.1.84 కోట్లతో ఆరు పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టింది. పిల్లలు ఆడుకునేందుకు అవసరమైన రకరకాల పరికరాలు, సుందరీకరణ, గ్రౌండ్ లెవలింగ్, రకరకాల మొక్కలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం, విద్యుత్ దీపాలంకరణ, తాగునీటి సరఫరా, వాకింగ్ ట్రాక్‌లు వంటివి ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ వహించారు. వన్‌టౌన్‌లోని బుద్ధ పార్కును రూ.50 లక్షలతో అభివృద్ధి చేశారు. పత్తేబాదలోని బృందావన్ పార్కును రూ.40 లక్షలతో ఆధునికీకరించారు. ఆర్ఎంఎస్ కాలనీలోని పార్కును ఇడా నిధులు రూ.30 లక్షలతో ఆధునిక హంగులతో తీర్చిదిద్దారు. రాజీవ్‌గాంధీ పార్కును రూ.30 లక్షలు, ఏలూరులోని అశోక్‌నగర్ పార్కును రూ.11 లక్షలతో అభివృద్ధి చేశారు.





అశోక్‌నగర్ పార్కులో ఆకర్షణీయంగా బుద్ధుడి విగ్రహం, పోస్టల్ కాలనీ నగరపాలక సంస్థ పార్కు



టూటౌన్ బృందావన్ పార్కులో బోటు షికారు



అశోక్ నగర్ పార్కులో చిన్నారుల సందడి



ఆర్ఆర్‌పేట పార్కులో ఆటల్లో బిజీగా చిన్నారులు

#### ఆహ్లాదకరంగా ఉన్నాయి



ఏలూరు నగరంలో పార్కుల అభివృద్ధితో ప్రజలకు కొంత మేర ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారు. సాయంత్రం వేళల్లో కుటుంబ సభ్యులు, పిల్లలతో సరదాగా పార్కులకు వెళ్లి గడిపేందుకు అవకాశం ఏర్పడింది. నగరంలోని మిగిలిన పార్కులను కూడా అభివృద్ధి చేస్తే బాగుంటుంది.

– వీరవల్లి నాగభూషణం, ఓఎన్‌జీసీ, ఏలూరు

#### ఆరోగ్య సంరక్షణ



ప్రజలు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పార్కులు, గ్రౌండ్‌లకు వెళ్లి వ్యాయామం చేయటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అవకాశం ఉంది. వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయటం శుభపరిణామం. ఏలూరులో పలు ప్రాంతాల్లో పార్కులను అభివృద్ధి చేయటం అభినందనీయం.

– కిలపర్తి, చలపతి రావు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి, ఏలూరు

#### పార్కుల్లో ఉత్సాహం



పిల్లలు సాయంత్రం వేళల్లో సరదాగా సమీపంలోని పార్కులకు వెళ్లి ఆడుకునేందుకు నగరపాలక సంస్థ పార్కులను అభివృద్ధి చేసింది. రకరకాల ఆటవస్తువులు, పరికరాలు ఏర్పాటు చేయటం వల్ల పిల్లలు ఉత్సాహంగా పార్కులకు వెళ్లి కాలక్షేపం చేయటానికి అవకాశం ఏర్పడింది. గతంతో పోల్చుకుంటే పార్కులన్నీ బాగా అభివృద్ధి చేశారు.

– గొంతిన రామకృష్ణ, వ్యాన్‌డ్రైవర్, ఏలూరు

#### ఆకర్షణీయంగా పార్కులు



ఎమ్మెల్యే ఆళ్ల నాని ప్రత్యేక శ్రద్ధతో పార్కులను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవటం మంచి పరిణామం. వన్‌టౌన్‌లోని బుద్ధ పార్కు, పత్తేబాదలోని బృందావన్ పార్కు ఇలా పలు పార్కులు ఆకర్షణీయంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. కుటుంబాలతో కొంతసేపు సరదాగా గడిపేందుకు పార్కులు దోహదపడుతున్నాయి.

– ఎండీ అస్లాం షరీఫ్, వాచ్‌షాప్, ఏలూరు

### ఉర్రూతలూగించిన సినీ సంగీత లహరి



పాట పాడుతున్న గాయకుడు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక ఎస్‌పీఎస్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో వైఎంహెచ్‌ఏ హాలులో ఆదివారం రాత్రి నిర్వహించిన పాడనా తీయగా సినీ సంగీత లహరి కార్యక్రమం ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. వివిధ టీవీ సంగీత పోటీల విజేతలు రసూల్ బాబు, సుధారాణిలతో పాటు స్థానిక గాయనీ, గాయకులు అర్జునరావు, యజ్ఞ ప్రసాద్, విజయ్, ప్రతీక్ష జైన్, హర్షిత, కోటేశ్వరి, సుకన్య, అనూష, ఎస్‌పీఎస్ బెస్ట్ సింగర్స్ సీజన్-1, -2 సిరీస్‌ల విజేతలు వివిధ చలన చిత్రాల్లో ప్రేక్షకులను విశేషంగా అలరించిన విజయవంతమైన గీతాలను పాడి అబ్బురపరిచారు. సినీ గీతాలను ఆలపించిన గాయకులకు సినీ సంగీతకారుడు వయోలిన్ బాలాజీ, ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ ట్రూప్ సంగీత వాద్యకారులు వాద్య సహకారమందించారు. ఎస్‌పీఎస్ మ్యూజిక్ అకాడమీ సంస్థ వ్యవస్థాపకులు ఎస్‌పీఎస్ వాసు సంగీత దర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అభిమానులకు వీనులవిందు చేసింది.

### గ్రామాల్లో విస్తృత ప్రచారం

పెదవేగి : వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ విజయరాయిలోని ఆ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పెదవేగి మండలం విజయరాయిలో ఆదివారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పెదవేగిలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి సోదరీమణులు వెంకటలక్ష్మి, శ్రీవల్లి గడపగడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్య చౌదరిని, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం విజయరాయిలో చర్చి వద్దకు వెళ్లి ఫాదర్ దివాకర్‌ను కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు.

# వలంటీర్ల సేవలు అభినందనీయం



ఎమ్మెల్యే నానిని కలిసిన వలంటీర్లు

ఏలూరు టౌన్: దేశానికే ఆదర్శంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్, సచివాలయ వ్యవస్థకు రూపకల్పన చేసి అమలు చేశారని, వలంటీర్లు ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజల అభిమానం పొందుతున్నారనే కక్షతో చంద్రబాబు కూటమి కుట్రలు చేస్తోందని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు 47వ డివిజన్ 8, 9, 10 సచివాలయాల పరిధిలో 20మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. వారంతా ఆదివారం ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ టీడీపీ హయాంలో ప్రజలు ఏదైనా ప్రభుత్వ పథకాలు, సేవలు కావాలంటే నెలల తరబడి కాళ్లరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగాల్సి వచ్చేదని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వలంటీర్లు ప్రజల ఇంటి వద్దకే వెళ్లి సేవలు అందిస్తున్నారని వివరించారు. ప్రభుత్వ సేవలను గడప వద్దకే తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. స్వచ్ఛందంగా రాజీనామా చేసిన వలంటీర్ల త్యాగాలను మర్చిపోమని, వారికి జగన్ తిరిగి అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మున్నుల జాన్‌గురునాథ్, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, కోలా స్వర్ణలత, వీరపోగు సరిత తదితరులు ఉన్నారు.

# భగవద్గీత నిత్య పారాయణ గ్రంథం



ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, చిన్నారులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో వేసవి సెలవుల సందర్భంగా ఐదు నుంచి 15 సంవత్సరాల వయస్సుగల విద్యార్థులకు భగవద్గీత ఉచిత శిక్షణా తరగతులు ఆదివారం స్థానిక వైఎంహెచ్‌ఏ హాలులో ప్రారంభించారు. విద్యార్థులకు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త జ్యోతిష్య విశారద హరి శ్రీనివాస్ శాస్త్రి భగవద్గీతపై శిక్షణ ఇచ్చారు. భగవద్గీత నిత్యపారాయణ గ్రంథమని, ప్రతి ఒక్కరూ భగవద్గీత పారాయణం చేసి గీతా సారాంశాన్ని తెలుసుకోవడం ద్వారా ప్రపంచ శాంతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. చిన్నారులు ఈ వయసు నుంచే భగవద్గీతను నేర్చుకోవడం వల్ల ఆధ్యాత్మిక ప్రభావంతో జీవన విధానం సుగమమౌతుందని వివరించారు. తొలుత ప్రార్థనలతో శ్రీకృష్ణుని ఆరాధనోత్సవం చేసి, చిన్నారులకు భగవద్గీత ప్రతులను అందజేసి దీపారాధనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యర్రా శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు వేసవికాలం సెలవుల్లో భగవద్గీత పఠన, ఆచరణ, శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యర్రా లక్ష్మీకామేశ్వరి, జిల్లెళ్లమూడి వరప్రసాదరావు, నుదురుపాటి కృష్ణ చైతన్య శర్మ, అధిక సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

# జగన్ పాలనకు మద్దతు ఇవ్వండి



జలాపరమేశ్వరికాలనీలో ఎన్నికల ప్రచారం

ఏలూరు రూరల్ : సంక్షేమ పథకాల సృష్టికర్త, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని 15వ డివిజన్ కార్పొరేటర్ తంగెళ్ల రాము కోరారు. ఆదివారం ఏలూరు నగరం జలా పరమేశ్వరస్వామి కాలనీ, ఆముదాల అప్పలస్వామి కాలనీ, వడ్డెర కాలనీలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాము మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ చూడని సంక్షేమ పథకాలు అమలయ్యాయని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గంలో సైతం పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందని అన్నారు. ప్రతి కుటుంబంలో ఇద్దరు లేక ముగ్గురు సంక్షేమ పథకాలు అందుకుంటున్నామని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు చెప్పారు. వీరంతా మరో ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు అమలు కావాలని కోరుతున్నారని వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి వైఎస్సార్ సీపీకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రచారంలో 15వ డివిజన్ ఎలక్షన్ ఇన్‌చార్జి పి.ధనిబాబు, ఏఎంసీ చైర్మన్ కుర్రెళ్ల రాంప్రసాద్, పార్టీ నాయకులు బొద్దాల రాము, రంగముత్యాలు, తలారి రాము, సూర్యకుమారి, ఎలగ అన్నవరం, జయరాం, సాయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత



ఎమ్మెల్యే నానిని కలిసిన అంజుమన్ అధ్యక్షుడు సులేమాన్, పెద్దలు

ఏలూరు టౌన్: ముస్లిం మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని, ముస్లింల సంక్షేమం, అభ్యున్నతికి పాటుపడుతున్నారని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఏలూరు అంజుమన్ అధ్యక్షుడు మహ్మద్ సులేమాన్, పెద్దలు ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు మేలు చేసేందుకు ఎమ్మెల్యే నాని విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ముస్లిం షాదీఖానాకు స్థలాన్ని కేటాయించటంతోపాటు, నిర్మాణానికి నిధులు సైతం మంజూరు చేశారని, ఉర్దూ స్కూల్ అభివృద్ధి, ముస్లింలు నివసించే ప్రాంతాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు నిర్మాణం, ముస్లిం మైనార్టీలకు రాజకీయంగానూ ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్నారని వివరించారు. ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ఏలూరులోనూ ముస్లింలకు తాము ఎప్పుడూ అండగా ఉంటున్నామని, ముస్లిం మైనార్టీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేలా తమవంతు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు.

# సంక్షేమ రథసారథికే పట్టం కట్టండి



10వ డివిజన్‌లో విప్ భీమేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రచారం



35వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ శ్రీనివాసరావు ప్రచారం



శాంతినగర్‌లో రాజీనామా చేసిన వలంటీర్ల ప్రచారం



15వ డివిజన్ జేపీ కాలనీలో ఎన్నికల ప్రచారం



41వ డివిజన్‌లో ఈదుపల్లి కళ్యాణి ఇంటింటా ప్రచారం

ఏలూరు టౌన్: పేదలు, మధ్యతరగతి వర్గాలకు సంక్షేమ పాలన అందిస్తూ.. మరోవైపు విద్యవైద్యంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి నూతన అధ్యాయాన్ని లిఖించటం.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ.. నేనున్నానంటూ ఎన్నికల కురుక్షేత్రంలో పెత్తందార్లతో యుద్ధ చేస్తోన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని, ఏలూరులో ఎమ్మెల్యే ఆళ్ల నానిని గెలిపించాలని కోరుతూ ఏలూరులోని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయండి.. భవిష్యత్తుకు భరోసా సీఎం జగన్‌తోనే అంటూ నినదిస్తున్నారు. 10వ డివిజన్‌లో నగరపాలక సంస్థ విప్ పైడి భీమేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరి సునీల్‌కుమార్, ఆళ్ల నానికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేయాలని కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ నగర కన్వీనర్ మోటమర్రి సదానందకుమార్, పార్టీ క్లస్టర్-3 అధ్యక్షుడు మంచెం మైబాబు, పార్టీ నాయకులు విఠల చంద్రశేఖర్, పిట్టా ధనుంజయ్ తదితరులు ఉన్నారు.

- 35వ డివిజన్‌లో నగర డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. బోసు శిభిరం రోడ్డు, విమలాదేవి స్కూల్ రోడ్డులో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సీఎం జగన్ పాలనకు మద్దతు తెలపాలని కోరారు. నాయకులు కాగని అచ్చిబాబు, కొత్తల చంద్రశేఖర్, కేవీపీ మాధవరావు, నేమాల సత్యనారాయణ, శెట్టి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.
- శాంతినగర్ 2వ రోడ్డులో లీగల్‌సెల్ ప్రత్తిపాటి తంబి, ప్రత్తిపాటి సిరి ఆధ్వర్యంలో రాజీనామా చేసిన వలంటీర్లతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఆళ్ల నాని, కారుమూరి సునీల్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.
- 15వ డివిజన్ జేపీ కాలనీలో డివిజన్ అధ్యక్షుడు అబ్బిరెడ్డి రంగముత్యాలు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా ఆళ్ల నానిని మరోసారి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పార్టీ యూత్ వింగ్ కార్యదర్శి డెక్కత జయరామిరెడ్డి, నాయకులు యలగా అన్నవరం, తదితరులు ఉన్నారు.
- 41వ డివిజన్‌లో ఈదుపల్లి కళ్యాణి, పవన్‌కుమార్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. 20వ డివిజన్‌లో కార్పొరేటర్ గూడూరి ఆదిలక్ష్మి, పార్టీ నాయకులు విజయప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు పిల్లంగోళ్ల సత్యదేవ్ ఎన్నికల ప్రచారం చేశారు. 2024 మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ మంచి జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. 13వ డివిజన్‌లో పార్టీ యువజన విభాగం నగర అధ్యక్షుడు నిడికొండ నరేంద్ర, 18వ డివిజన్‌లో కార్పొరేటర్ కేదారేశ్వరి, పార్టీ నాయకులు ఇనపనూరి జగదీష్, ఏలూరు టూటౌన్‌లో పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కిలాడి దుర్గారావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.